# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 3, మే 2023 8 పేజీలు




## నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్



2 లో..

ఆదిలాబాద్, ప్రభాతవార్త: రైతులకు అండగా ఎప్పుడు మేముంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గత రెండు, మూడు రోజులులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు చోట్ల రైతన్నల పంటలు చేతికి వస్తున్నాయి అనుకునే లోపే ఈ అకాల వర్షానికి పంట మొత్తం నేలపాలు కావడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆరోగ్య మహిళ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

2 లో..



--జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

మహిళ ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హమాలివాడ బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.



2 లో..

## నిరుపేద విద్యార్థులకు జిల్లా.. విద్యాశాఖ చేయూత

- పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్
- సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలల్లో రెగ్యూలర్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం కోర్సులలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుండగా రాష్ట్రంలోని వివిధ పాల్‌టెక్నిక్‌లలో ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో ప్రవేశం కోసం పాలిసెట్ ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తారు. పాలిసెట్, టీఎస్ఆర్‌జేసిలలో ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి సీటు పొందినట్లుయితే మంచి భవిష్యత్ ఉండడంతో పదో తరగతి చదివిన విద్యార్థులు ఈ శిక్షణపై ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.



శిక్షణ బాగుంది : బండి ప్రణీత, దహెగాం మండలం

నేను ఇటీవలే దహెగాం మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పదో తరగతి పూర్తి చేశాను. నేను పాలిసెట్,టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నాను. పాలిటెక్నిక్ చదవాలనే కోరికతో కాగజ్‌నగర్‌లో ఇస్తున్న ఉచిత శిక్షణను సద్విని యోగం చేసుకుంటున్నాను. ప్రతీ రోజు క్రమం తప్పకుండా తరగ తులకు హాజరవుతున్నా. పాలిసెట్‌లో మంచి ర్యాంకు సాధించి సీటు సాధిస్తా. పేద విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం బాగుంది.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

వివరాలు 8 లో..



## పొరపాట్లు లేని ఓటరు జాబితా రూపొందించాలి

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,ప్రభాతవార్త : ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్డీఓ రాజేశ్వర్‌తో కలిసి మండలాల తహసీల్దార్లతో ఓటర్ జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



-మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

-ఇండ్ల పట్టాలు పంపిణీ

2 లో..

నస్పూర్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి స్థలాల్లో సుధీర్ఘ కాలంగా నివసిస్తున్న సుమారు 500 మంది లబ్దిదారులకు మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మంగళవారం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.

# నిరుపేద విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ చేయూత

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

**మొదటిపేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలల్లో రెగ్యూలర్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం కోర్సులలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుండగా రాష్ట్రంలోని వివిధ పాల్‌టెక్నిక్‌లలో ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో ప్రవేశం కోసం పాలిసెట్ ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తారు. పాలిసెట్, టీఎస్ఆర్‌జేసిలలో ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి సీటు పొందినట్లుయితే మంచి భవిష్యత్ ఉండడంతో పదో తరగతి చదివిన విద్యార్థులు ఈ శిక్షణపై ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. దూరప్రాంతాలకు వెళ్లి శిక్షణ తీసుకోవాలంటే ఖర్చుతో కూడుకోవడంతో ఈ కోర్సులపై ఆకస్తి ఉన్న ఎంతో మంది నిరుపేద విద్యార్థులు శిక్షణ తీసుకోలేక పోతున్నారు. అలాంటి విద్యార్థుల



భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యాశాఖ, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు తమ వంతుగా చేయూతనందిస్తూ అండగా నిలుస్తుంది. కోచింగ్ సెంటర్ కన్వీనర్, జిల్లా విద్యాధికారి పార్షి అశోక్, కో కన్వీనర్, మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి, కో ఆర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్‌ల ఆధ్వర్యంలో కోచింగ్ అందిస్తున్నారు. పదో తరగతి పూర్తి చేసుకుని పాలిసెట్,టీఎస్ఆర్‌జేసిలపై ఆకస్తి ఉన్న నిరుపేద విద్యార్థుల కోసం కాగజ్‌నగర్ పట్టణంలోని డీఆర్‌సీ భవనంలో పాలిసెట్,టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్షల కోసం ఏప్రిల్ 14 నుండి ప్రారంభం కాగా మే 14వ తేదీ వరకు నెలరోజుల పాటు ఈశిక్షణ కొనసాగనుంది. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉచిత కోచింగ్ ఇస్తున్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్, దహెగాం, కౌటాల, ఆసిఫాబాద్, కెరమెరి మండలాలతో పాటు ఆయా మండలాల నిరుపేద విద్యార్థులు ఈ ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నారు. శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా విద్యాధికారి పార్షి అశోక్, కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహాంలు సందర్శించి విద్యార్థులకు



పలు సూచనలు చేశారు.

**విషయనిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ ...**

పాఠశాల విద్యాశాఖ, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణలో గణితం,భౌతికశాస్త్రం,రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, ఇంగ్లీష్ సబ్జెకుల్లో పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్షలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు శిక్షణ కల్పిస్తున్నారు. విషయనిపుణులైన ఉపా ధ్యాయులు దుర్గం మోహన్, తిరుపతి, సాబీర్ (గణితం), మధూకర్, తిరుపతయ్య, కిషన్ (భౌతిక శాస్త్రం), శాంతి కుమార్ (జీవశాస్త్రం), మామిడాల శ్రీశైలం (ఇంగ్లీష్) సబ్జెకులను బోధిస్తున్నారు. శిక్షణ తరగతుల సమయంలో వివిధ రకాల పరీక్షలను నిర్వహించి మంచి ఉత్తీర్ణతతో పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి సీటు మంచి కళాశాలల్లో సీటు సాధించేందుకు తమ వంతుగా కృషిచేస్తున్నారు.

**సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు...**

జిల్లా విద్యాశాఖ ఆధ్వ్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మంచి శిక్షణ అందించండంతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, కాగజ్‌నగర్, దహెగాం, కౌటాల మండలాలతో పాటు ఆయా మండల నుండి ప్రతీ రోజు శిక్షణ తరగతులకు హాజరైన శిక్షనను సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లాలోని ఆయా మండలాల నుండి 140 మంది పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణకు హాజరవుతున్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షణ తమ పిల్లలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**మంచిర్యాంకు సాధించాలని: కుమ్మరి రచన, ఆసిఫాబాద్**



నేను ఆసిఫాబాద్‌లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం (కేజీబివి)లో పదో తరగతి పూర్తి చేశాను. కాగజ్‌నగర్‌లోని డీఆర్‌సిలో ఉచిత శిక్షణ ఇస్తున్నారని సమాచారం తెలుసుకుని ఇక్కడికి రోజు వచ్చి తరగతులుక హాజరవుతున్న మేము పరీక్షలో మంచి ర్యాంకు సాధించేలా మెళకువలు నేర్పిస్తున్నారు. పేద విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వడం బాగుంది. మంచి ర్యాంకు సాధించి అందరిచే ప్రశంసలు పొందుతాను.

**పేద విద్యార్థులకు శిక్షణ అందించాలనే లక్ష్యంతో : కోచింగ్ కోఆర్డినేటర్ కటుకం మధూకర్ (జిల్లా సైన్స్‌అధికారి)**



పేద విద్యార్థులకు శిక్షణ అందించేలా లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్షల కోసం ఉచిత శిక్షణను అందిస్తున్నాం. ఈ శిక్షణ తీసుకొని ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించి పాలిసెట్ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బీటెక్ రెండవ సంవత్సరంలో నేరుగా అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుంది. మంచి ఉద్యోగఅవకాశాలు కూడా వస్తాయి.

**శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి :పార్షి అశోక్, కోచింగ్ కన్వీనర్, జిల్లా విద్యాశాఖ అధికారి**



పేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ డీఆర్‌సీ భవనంలో పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్షల కోసం ఉచిత శిక్షణు అందిస్తున్నాం. ఈ శిక్షణకు జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 140 మంది విద్యార్థులు ప్రతీ రోజు తరగతులకు హాజరవుతున్నారు. విషయనిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ అందిస్తున్నాం. విద్యార్థులను శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.

**పేద విద్యార్థులకు ఉపయోగం : గడ్డం బిక్షపతి, కోచింగ్ కో కన్వీనర్,ఎంఈఓ**



జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షణ తరగతుల్లో విషయ నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ కల్పి స్తున్నాం. పదో తరగతి పూర్తి చేసుకున్న పేద విద్యార్థులు పాలిసెట్, టీ ఎస్ఆర్‌జేసిలో మంచి ర్యాంకు సాధించేందుకు ఎంతో ఉపయో పడుతుంది. ఉపాధ్యాయులు అందిస్తున్న శిక్షణను విద్యార్థులు శ్రద్ధగా విని సద్వినియోగం చేసుకుని మంచి ర్యాంకు సాధించాలి.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



**మొదటిపేజి తరువాయి :**మంగళవారం తలమడుగు మండలంలోని బరంపూర్, రేకులగూడ, నందిగామ గ్రామాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. నష్టపోయిన పొలాల్లోకి వెళ్లి పంటలను పరిశీలించారు. రైతులకు అండగా మేము ఉంటామని, దేశానికి వెన్నెముక రైతులని, రైతులకు నష్టపరిహారం ఇప్పించే దిశగా చూస్తానని రైతులకు ధైర్యాన్ని నింపారు. కలెక్టర్ వెంట బరంపూర్ సర్పంచ్ భగీరథబాయ్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ, రాజేశ్వర్, తహసీల్దార్ వనజారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, మండల వ్యవసాయాధికారి మహేందర్, కేదారేశ్వర్‌రెడ్డి, సంజీవ్, ప్రతాప్ పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహం స్థాపించాలి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహం స్థాపించాలని పట్టణ పద్మశాలీ సేవ సంఘం నాయకులు కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావుకు విగ్రహం స్థాపించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నూరు అశోక్ మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమ నేత, ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేసిన వ్యక్తి, ఆసిఫాబాద్ తొలి ఎమ్మెల్యే అయిన కొండా లక్ష్మబణ్ బాపూజి విగ్రహం స్థాపించడం కోసం జిల్లా ప్రతినిధులకు, అధికారులను కోరినట్లు తెలిపారు అదే విధంగా జిల్లా కేంద్రంలో నిర్మించి తలపెట్టిన పద్మశాలీ భవనం నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో పద్మశాలీ సంఘం నాయకులు శ్రీనివాస్, శంకర్, తిరుపతి, రాజు, తదితరులు ఉన్నారు.

# పొరపాట్లు లేని ఓటరు జాబితా రూపొందించాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,ప్రభాతవార్త*

**మొదటిపేజి తరువాయి :** ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్డీఓ రాజేశ్వర్‌తో కలిసి మండలాల తహసీల్దార్లతో ఓటర్ జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పనపై ఎజెండా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని ఓటరు జాబితా నుండి తొలగించే వారి వివరాలను పున: పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఫారం 7 ద్వారా నోటీసులు జారీ చేసి తొలగింపుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధల మేరకు 18 సంవత్సరాలు వయసు అర్హాత గల ప్రతీ ఒక్కరూ ఫారం 6 ద్వారా తమ ఓటు నమోదు చేసుకొనే విధంగా మండలాలలో , గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వమించాలని



తెలిపారు. ఓటర్ల వివరాలు నమోదు చేసి సమయంలో చిరునామాలు స్పష్టంంగా సేకరించాలని, బయట వ్యక్తులు బూత్ స్థాయి అధికారులుగా ఉండకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షించాలని తెలిపారు. ఓటరు కార్డుల ప్రింటింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఆధార్ అనుసంధానం త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల తొలగింపులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా తహీసల్దార్లు ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి ఈవిఎం పరికరాల పరిశీలన కార్యక్రమం ఉంటుందని అన్ని దరఖాస్తు ఫారములు తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని తెలిపారు. గొర్రెల పంపణి కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారులకు యూనిట్లు అందేందుకు తహసీల్దార్ కార్యాలయం నుండి అందించే కుల ధృవీకరణ పత్రాలు జారీ అంశంలో పారదర్శకంగా వ్యవహరించాలని పశు సంవర్థక శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గొర్రెల యూనిట్ల మంజూరుకై లబ్దిదారుల నుండి డీడీలు కట్టించుకునే విధంగా పశు సంవర్థక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల తహసీల్దార్లు, పశు సంవర్థక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ హాజరయ్యారు. ఈఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు మండల నాయకులకు ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పార్టీ సంక్షేమ పథకాల గురించి చక్కగా వివరించారు. సభ నిర్వహణ ప్రజా సమీకరణ, భోజన, వాహనా కార్యక్రమ బాధ్యతలను రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అహేమద్ అజిమోద్దీన్ చక్కగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంతన్‌పల్లి నుంచి పాల్గొనవారు మాజీ మండల అధ్యక్షులు మునీర్, డోల్కలా యేసు గ్రామ అధ్యక్షులు సులేమాన్, యాపై నవీన్, మాజీ సర్పంచ్ జగ్జీవన్, మోయినోద్దీన్ , దాసరి సత్యం, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి లోక భూమారెడ్డి పరామర్శ

ఉట్నూర్,ప్రభాతవార్త:



ఉట్నూర్ మహిళ జిల్లా నాయకురాలు సుమన్ భాయ్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న పాడి పారిశ్రామిక మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుమన్‌భాయ్‌ని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, మెస్రం భీంరావు, కాలేరి రవి చందర్, బీజేపీ నాయకులు సడిగే రాజేశ్వర్ పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కార్మిక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశుధ్య కార్మికులకు శుభవార్త వినిపించారు. కార్మికుల వేతనాలను మరో రూ.1000 పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో స్థానిక ఫిల్టర్ బెడ్‌లో ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి కార్మికులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవలే కార్మికులకు అందాల్సిన ఎరియల్స్‌ను సైతం అందజేసినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న వారి సేవలను గుర్తిస్తూ తగు ప్రాధాన్యతను ఇస్తున్నామని వివరించారు. అటు వేతనాల పెంపు పట్ల పలువురు కార్మికులు సైతం తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పవన్‌నాయక్, ఆవుల వెంకన్న, బండారి సతీష్, సృజన్, స్వామి, శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా యానివర్సరీ డే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కూర గ్రామంలోని ఒకటవ అంగన్‌వాడీ సెంటర్‌లో యానివర్సరీ డేను మంగళవారం నిర్వహించారు. జూన్ 2022 నుంచి ఏప్రిల్ 2023 వరకు పిల్లలకు ఏమైతే చెప్పామో అవి అన్నికూడా చెప్పించడం జరిగింది. ఆటలు, పాటలు, కథలు, సృజనత్యాత్మక కథలు సంసిద్ధత చేయడం, అక్షర శబ్ద పరిచయం చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్‌శాడీ సూపర్‌వైజర్ శృతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు బి నర్సమ్మ, వార్డుమెంబర్లు గెడం లక్ష్మీ, సిడాం శకుంతల, ఆయమ్మ, పిల్లలు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్ విడుదల

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం బీఎస్పీ నాయకులు తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ మాట్లాడారు. ఈనెల 7న జరగబోయే తెలంగాణ భరోసా సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షులు బెహన్ మాయావతి వస్తున్నందున జిల్లా వాసులు, విద్యార్థులు, నిరుద్యోగులు, బహుజనులు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇన్‌చార్జి భాన్సిలాల్ మాట్లాడారు. బహుజనులు స్వచ్ఛందంగా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరిఫ్ మీర్జా, జిల్లా నాయకులు, సోన్ కాంబ్లే, సునీల్, సృజన్ పాటిల్, సంధ్యారాణి, విజయమ్మ, సాయికుమార్, అరవింద్ పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని చింతల్‌బోరి గ్రామానికి చెందిన ముండే మారుతి అనే వ్యక్తి ఇటీవలే మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. వీరితో పాటు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు, ఆయా గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో జిల్లా జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని సాలెగూడ గ్రామానికి చెందిన టేకం రుక్మబాయి-లక్ష్మణ్‌ల కూతురు వివాహ వేడుక ఇంద్రవెల్లి మండలంలోని మర్కగూడ గ్రామానికి చెందిన కుమ్ర నాగుబాయి-లక్ష్మణ్ కుమారునితో మర్కగూడలో జరగగా ఈ వివాహ వేడుకకు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు నాయకులు కనక తుకారాం, రాథోడ్ అనిల్ పాల్గొన్నారు.

## తెలంగాణ భరోస సభ విజయవంతం చేద్దాం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ భరోసా సభను ప్రజలందరూ విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు నైతం కృష్ణ అన్నారు. తలమడుగు మండలంలోని పల్సి(బి) గ్రామంలో మంగళవారం తెలంగాణ భరోసా సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గ్రామస్తులతో కలిసి బీఎస్పీ నాయకులు విడుదల చేశారు. ఈనెల 7న జరగబోయే తెలంగాణ భరోసా సభకు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జీ కుమారి మాయావతి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈసభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా కోశాధికారినైతం కృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సామాగ్రి అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మేడే వారోత్సవాల సందర్భంగా బీసీడబ్ల్యూఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాందా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు పళ్యాలు, చాపలు, మ్యాట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కో కన్వీనర్ దుమల అశోక్, చాందా గ్రామ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు భగత్ విఠల్, ఆనంద్, విఠల్, శ్రీనివాస్, దత్తు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మాణం

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లపై సంఘం సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయింది. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డిప్యూటీ రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటి జిల్లా సహకార అధికారి తారామణి ఆధ్వర్యంలో అవిశ్వాన తీర్మాణం చర్చించుటకు గాను సంఘం పాటకవర్గ సభ్యులను హాజరు కావాల్సిందని ఆదేశించినప్పటికి సభ్యులు సమయానికి రాక పోకవడంతో ఆవిశ్వాస తీర్మాణం విగిపోయిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మాణాన్ని సభ్యులు నిరూపించక పోవడంతో మరల సంవత్సరం పాటు అవిశ్వాస తీర్మాణం పెట్టడానికి వీలు లేదన్నారు. అనంతరం వచ్చిన ముగ్గురు సంఘం సభ్యులు అవిశ్వాసన తీర్మాణం వీరిపోయిందని ఎలా చెప్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై కోర్టులోనే తేల్చుకుంటామని సభ్యులు నాగరాడే రాజు, విఠల్, కబీర్ తెలిపారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా కౌటాల సీఐ సాదిక్‌పాషా, సిర్పూర్ (టి) ఎస్ఐ దీకొండ రమేష్‌గౌడ్, ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సెట్ ఫలితాల్లో బెల్లంపల్లి సిఓఈ బాలుర గురుకుల హవా

బెల్లంపల్లి, ప్రభాతవార్త




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాయాల సంస్థ సోమవారం రాత్రి ప్రకటించిన సిఓఈ సెట్-2023 రెండవ రౌండ్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల బెల్లంపల్లి విద్యార్థుల హవా నడిచింది. ఏకంగా 16మంది సీట్లు సాధించారు. వచ్చే విద్యా సంవత్సరం సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలేన్సీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం నిర్వహించిన సిఓఈ సెట్ మొదటి దశ ఫలితాలు ఇప్పటికే విడుదలవగా రెండవ దశ ఫలితాలు సోమవారం విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. గురుకులంలో ఈ సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న 71 మంది విద్యార్థులు ఈ సెట్‌కు హాజరయ్యారు. అందులో 12 మంది మొదటి దశలో సీట్లు సాధించగా మరో 16మంది రెండవ లిస్ట్‌లో సీట్లు సాధించారు. అదేవిధంగా సైనిక్ స్కూల్ ఎంట్రాన్స్ టెస్ట్‌లో ముగ్గురు విద్యార్థులు ఇప్పటికే సీట్లు సాధించి జాయిన్ అయ్యారు. ఇప్పటి వరకు 71 మంది విద్యార్థుల్లో ఐఐటి నీట్ శిక్షణ కేంద్రాలైన సిఓఈలలో 25మందితో కలిసి మొత్తం 28మంది సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో నిరంతరం విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుత్నున సిబ్బంది సమిష్టి కృషి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను నమోదు చేస్తామన్నారు. ఉత్తమ ఫలితాలే ధ్యేయంగా పనిచేస్తున్న బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు బోధన సిబ్బందికి ఆదిలాబాద్ రీజియన్ సాంఘిక సంక్షేమ గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి(ఆర్సీఓ) అభినందనలు తెలిపారు. 28 మంది విద్యార్థులు సైనిక్, సిఓఈ లో సిట్లు సాధించిన సందర్భంగా ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్సీవో కొప్పుల స్వరూపరాణి ఫోన్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# మంచిర్యాల వార్త

## మందమర్రిని గ్రామపంచాయతీ చేయాలని తహాసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన గ్రామస్థులు

మందమర్రి, ప్రభాతవార్త




మంగళవారం మందమర్రి తహాసిల్దార్ కార్యాలయం నందు ఊరు మందమర్రి నార్లపూర్, ఊరు రామకృష్ణాపూర్ గ్రామస్థులు తమ మూడు ఊర్లను కలిపి గ్రామ పంచాయతీగా చేయాలని తహాసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మేసినేని అరుణ్ కుమార్, ఎండి ముజాహిద్‌లు మాట్లాడుతూ గత పాలకులు కానీ ప్రస్తుతం ఉన్న పాలకులు కానీ ఏజెన్సీ చట్టాలను కాలరాసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని మందమర్రిలో మున్సిపాలిటీ ఎలక్షన్లకు మేము వ్యతిరేకము కాదని మున్సిపాలిటీ నుండి నార్లపూర్ ఊరు రామకృష్ణాపూర్, ఊరు మందమర్రి మూడు ఊర్లను కలుపుతూ గ్రామ పంచాయతీగా ప్రభుత్వం ప్రకటించే విధంగా ఇక్కడ ఉన్న రాజకీయ నాయకులు అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని దశలవారీగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది భార్గవ్ పటేల్, పల్లె పృథ్వీరాజ్, పెద్ది అక్షయ్, భూముని కిషోర్, ఏదుల రాయమల్లు, పెద్ది కిరణ్, గుండం రమణ, గుండం రాజేష్, సేనెని ప్రదీప్, బునెని రాజ్ కుమార్, కృష్ణ గౌతమ్, పెద్ది వివేక్, నాగేష్ సంతోష్, హరి, ఆకాష్, కౌశిక్, శంకర్, అంజి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజారాం ఎల్లమ్మ తల్లి వద్ద ఏం జరుగుతుంది

వేమనపల్లి, ప్రభాతవార్త





సిపిఐ జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ తన పార్టీ శ్రేణులు గ్రామస్థులతో కలిసి రాజారాం ఎల్లమ్మ, దశావతార దేవతలు కొలువై ఉన్న దైవక్షేత్రాన్ని సందర్శించారు. దేవస్థానం వద్ద ఇటీవల గుడి నిర్మాణం పేరుతో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారని అన్నారు. డీజైన్ లేకుండా, తవ్వకాలు చేయటంలో ఆంతర్యం ఏమిటోనని, పలు అనుమానాలు ఉన్నాయని దుయ్యబట్టారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుడు, నెన్నెల మండలం కొనంపేటకు చెందిన ఒగ్గు కథకుడు, ఆవుడంకు చెందిన ఓ పూజారి ఈ తవ్వకాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. అమావాస్య రోజు ఎక్కడా గుడి నిర్మాణానికి పూజ చేయరని అన్నారు. జనవరి 23వ తేది అమావాస్య రోజే ఇక్కడ గుప్త నిధుల అన్వేషణ జరిగిందన్నారు. గుడి నిర్మాణం పేరు చెప్పి తవ్వకాలు జరిపారన్నారు. అప్పుడు దేవస్థానం వద్ద చుట్టూ తవ్వారు. గ్రామస్థులు నిలలతీయటంతో ఇప్పుడు వేరే చోట పిల్లార్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఇప్పుడు నిర్మాణం చేపట్టేది మరో చోట ఉంది. దేవస్థానంకు నిర్మాణానికి సంబందమే లేదని ఇక్కడ నిర్మిస్తున్న మీరు అక్కడ ఎందుకోసం తవ్వకాలు చేశారన్నారు. దీనిపై దర్యాప్తు చేయాలని రూరల్ సిఐ విద్యాసాగర్‌కు కోరారు. ఫిర్యాదు అందజేస్తే విచారణ చేపడతామని అన్నారు. మండల కార్యదర్శి అందె పురుషోత్తం, దేవనబోయిన శంకర్, అందె మహేష్, హనుమంతుడు, బుర్ర హనుమంతు, నాగయ్య, మేకల రాములు, బోరెం మల్లేష్, భీమయ్య, లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపేటలో గడపగడపకు కాంగ్రెస్

దండేపల్లి, ప్రభాతవార్త



గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామంలో రెండవ రోజు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చేస్తున్న సేవ కార్యక్రమాలను వివరించి చెప్పారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని గ్రామాల్లో నెలకొన్న సాగునీటి సమస్య తాగునీటి సమస్య ఇతర సమస్యలన్ని తీర్చుతామని హామీ ఇచ్చారు. అనంతరం రెబ్బనపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రేణుక ఎల్లమ్మ బోనాల జాతరకు హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి గడ్డం నాగరాణి త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొప్పిడి మురళీకృష్ణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల దుర్గాప్రసాద్, నాయకులు కంది సతీష్, కనక జంగూ, అడయి కాంతారావు, ఆకుల రామన్న, రాజయ్య, ప్రశాంత్, నిహల్ ఖాన్, సందాని సత్కు, వేముల నర్సయ్య, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కొట్నాక తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంబడి తిరుపతి, సత్య గౌడ్, మన్నె దేవయ్య, కొట్టే మల్లేష్, బందెల శ్రీనివాస్ గౌడ్, జంగిలి ప్రసాద్, కొట్టే శ్రీనివాస్, ఎంబడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలి

మందమర్రి, ప్రభాతవార్త






మంగళవారం మందమర్రి ఏరియా ఇల్లందు క్లబ్‌లో ఏర్పాటు చేసిన వర్క్‌షాపులో ముఖ్య అతిథి డిఎంఎస్ మెకానికల్ అరుముగం మాట్లాడుతూ ఓపెన్ కాస్టలలో మట్టితీసే క్రమంలో హెవీ ఎర్త్ మూవింగ్ మిసనరీ సేఫ్టీ ఫీచర్సు, వాటి ఎస్ఓపిల గురించి క్షుణ్ణంగా వివరిస్తూ సూపర్‌వైజర్లు, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్ ప్రాజెక్ట్ ఇంజనీర్స్, టెక్నిషియన్స్ హెచ్ఈఎంఎం కంపెనీ లెవల్ ఆపరేటర్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ మొదలైన వారు రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.గురువయ్య, జనరల్ మేనేజర్ సేఫ్టీ కార్పొరేట్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా జియం సేఫ్టీ జాన్ ఆనంద్, శ్రీరాంపూర్ ఏరియా జియం బి. సంజీవ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా జియం జి.దేవేవందర్ అన్ని ఏరియాల ఏఎస్ఓలు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్విరాన్మెంట్ అధికారికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందిన సింగరేణి ఆర్జీ 3 ఎన్విరాన్మెంట్ అధికారి ఎండి.షఫీని మంగళవారం ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్విరాన్మెంట్ విభాగంలో సింగరేణికి అందించిన సేవలను కొనియాడుతూ, కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్, మెనేజర్ శరవణన్, ఇంజనీర్, ఆఫీస్ స్టాఫ్, కార్మికులు పాల్గొన్నారు.

# శ్రమ శక్తి అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

నస్పూర్, ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 1న హైదరాబాద్ రవీంద్ర భారతీలో తెలంగాణ ప్రభుత్వం నుంచి శ్రమశక్తి అవార్డు పొందిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం,శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, జియం కమిటీ సభ్యులు పెట్టం లక్ష్మణ్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి పానుగంటి సత్తయ్య, ఆర్కే5 గని మైనింగ్ సర్దార్ శ్రీనివాస రావులను మంగళవారం జియం కార్యాలయంలో జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి ఘనంగా సన్మానిం చడం జరి గింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శ్రమశక్తి అవార్డు పొందిన వారు అభినందనీయులని, వారు అందించిన సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్వోటు జియం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, డిజియం(పర్సనల్) అరవిందరావు, డిజియం(ఐఈడి) చిరజీంవులు, క్వాలిటీ మేనేజర్ కె. వెంకటేశ్వర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(సివిల్) శ్రీధర్, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ మనుమాన్ గౌడ్, డివైపిఎం దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఓ కాంతారావు, జియం కార్యాలయ ఫిట్ కార్యదర్శి పివి రావు, జనరల్ మేనేజర్ కార్యాలయ మహిళా ప్రతినిధి ఆకుల అఖిల తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*



రైతులకు కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో మంగళవారం అడిషనల్ కలెక్టర్ (పౌరసరఫరాలశాఖ) రాజేశం అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలపై వ్యవసాయశాఖ, మార్కెటింగ్(సొసైటి)వారికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు చేయు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కనీస మద్దుతు ధర (17 శాతం కంటే తక్కువ తేమ ఉండాలి), క్వింటాళుకు రూ. 2,060, సాధారణ వరిధాన్యానికి రూ. 2,040 ఉందని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఏఈఓ తప్పకుండా అందుబాటులో ఉండి తేమశాతం ఎంత ఉందో పరిశీలించాలని అన్నారు. రైతులకు ఎవ్వరు కూడా ముందుగా సంచులను ఇవ్వకూడదని అన్నారు. తాలు తప్ప లేని మంచి ధాన్యంను కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, డీఎస్ఓ తారామణి, డీఎం గోపాల్, మార్కెటింగ్ చైర్మన్ శ్రీనివాస్, రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చిలువేరి సత్యనారాయణ, ఏడీఏ మనోహర్, ఆయా మండలాల ఏఓలు, ఏఈఓలు , రైస్ మిల్లర్ల యజమానులు, సొసైటి సీఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కుల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :*

జిల్లాలో 2020-21 సంవత్సరంలో జరిపిన వరిధాన్యం కొనుగోలుకు సంబంధించిన కమీషన్ చెక్కులను పంపిణి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సురేందర్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యంకు సంబంధిచంఇన కమీషన్ 73 లక్షల రూపాయలు, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జరిగిన ధాన్యం కొనుగోలుపై వచ్చిన కమీషన్ 15 లక్షల రూపాయల కమీషన్ చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి తారామణి, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కెరమెరి ఘాట్‌లో అధిక భారం వాహనాలను నియంత్రించండి

**- పేద మధ్య తరగతి ప్రజల ప్రాణాలను కాపాడండి**

**-మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సుజుహిద్‌ఖాన్ డిమాండ్**

*కెరమెరి ,ప్రభాతవార్త :*



కెరమెరి మండల కేంద్రానికి కిలోమీటర్ దూరంలో ఉన్న కెరమెరి ఘాట్‌లో అధిక భారం గల వాహనాలను కేటిసి లారీలను ఘాట్స్ పైకి వెళ్లకుండా అధికారులు నియంత్రించాలని పేద మధ్యతరగతి ప్రజల ప్రాణాలను పాడాలని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సుజాహిద్ ఖాన్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 8 కిలో మీటర్లు గల ఇరుకైన ఘాట్ రోడ్‌లో ఎన్నో మూల మలుపులు కలిగి ఉట్నూర్ నుండి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం వైపు కొన్ని వందల ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులలో రాత్రి పగలు ప్రయాణిస్తుంటారు. చిన్న అజాగ్రత్త వహించిన ప్రాణాలకే ముప్పు అటువంటి రహదారిలో అధిక బరువైన కేటిసి సిమెంట్ వాహనాలు నిత్యం నడుస్తుండడంతో ప్రమాదాలు జరుగుతూ పేద మధ్య తరగతి ప్రజల ప్రణాలు గాల్లో కలిసి పోతున్నాయి. అధిక బరువు గల వాహనాలకు ఎలాంటి అనుమతులు లేకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం టాక్స్‌లు తప్పించుకోవడానికి అడ్డదారిలో వాహనాలు నడిపస్తున్నారని ప్రయాణికులను ఇబ్బంది పెడుతూ అధిక బరువు గల వాహనాలు నిత్యం నడుస్తుండడంతో రోడ్డుకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్డు అధ్వానంగా తయారైంది అన్నారు. ఆర్అండ్‌బి,కలెక్టర్, పోలీసు అధికారులు, స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి భారీ వాహనాలను నియంత్రించాలని ఆయన డిమాండ్‌చేశారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేలా చూడాలి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చొరవ చూపాలని బీజేపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు తలపెట్టిన సమ్మె 5వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మర్రి శశిధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్‌లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆరోపించారు. వీరు పడుతున్న శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ వీరిని పట్టించుకోవడం ఏలదన్నారు. విరి శ్రమను గుర్తించచకుండా వీరి డిమాండ్‌లను లెక్క చేయకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే ఇంటికోఉద్యోగం ఇస్తా అన్న కేసిఆర్ ఇప్పుడు ఉన్న ఉద్యోగాలు ఉంటాయో పోతాయో అన్న స్థాయికి దిగజారిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు , జిల్లా పదాధికారులు, కన్వీనర్లు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*కెరమెరి ,ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటియూసి జిల్లా కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల గత ఆరు నుండి 8 నెలల పెండింగ్ వేతనాలు ఉన్నాయి. వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో కుటుంబాన్ని పోషించలేక పరిస్థితిలో గ్రామ పంచాయతీ కార్మికుల పరిస్థితి ఉంది జీవో నెం.51ని తీసకొచ్చి మల్టీ పర్పస్ పేరుతో ఏ పని అంటే ఆ పని చేపిస్తున్నారు. ఇచ్చే వేతనం రూ. 8500 కానీ ఇవి వకూడా సక్రమంగా చెల్లించడం లేదు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవలాని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, మండల కన్వీనర్ కుటికెల ఆనంద్‌రావు. దుర్గ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్మికులు అనిల్, బాలు, జయంత్, రాజు, సంతప్, యాదవ్‌రావు, శ్రీకాంత్, పాండు, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వార్సికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మినర్సింహం మాట్లాడుతూ డిగ్రీ ముగించుకొని వెళ్తున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండే విధంగా కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డిగ్రీ కోర్సులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.రాజేశ్వర్, డి. జనార్ధన్, టి.దత్తాత్రేయ, దేవేందర్, వెంకటేశం, శారద, కృష్ణవేణి,డా.టేమాజి పాల్గొన్నారు.

## వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*కెరమెరి ,ప్రభాతవార్త :*



ఐకేపిలో పనిచేస్తున్న వీఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటియూ జిల్లా కార్యదర్శి జాదవ్ రాజేందర్ గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి పెరక శ్రీకాంత్ అన్నారు. ఐకేపి వీఓఏల 16వ రోజు నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని అన్నారు. అర్హులైన వీఓఏలను సీసీలుగా పదవి ఉన్నత కల్పించి వారికి న్యాయం చేయాలని, వారిపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు రాథోడ్ విజయ్, గ్రామ పంచాయతీ కార్మికులు అనిల్, రాజు, జైవంత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్రాంచి పోస్టాఫీసు ప్రారంభం

*వాంకిడి ,ప్రభాతవార్త :*



వాంకిడి మండలంలోని చౌపన్‌గూడ గ్రామ పంచాయతీకి నూతనంగా మంజూరైన పోస్టాఫీసుని సిరికొండ సతీష్ కాగజ్‌నగర్ డివిజన్ ఇన్స్పెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా అందుబాటులో ఉన్న సేవలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిడాం అన్నిగా, ఉప సర్పంచ్ సిడాం జుగాదిరావు, బీపిఎం లతీఫ్, పోస్ట్‌మెన్ చందు, బాబులాల్, వార్డు సభ్యులు ఆత్రం అయ్యుబాయి, ఆత్రం రాంబాయి. ఖానాపూర్ గ్రామ పటేల్ ఆత్రం లచ్చు, కారోబారి సిడాం కట్టి, ఫీల్డ్ అసిస్టెంట్ రాథోడ్ ప్రేమ్ దాస్, జాదవ్‌రాజు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలు కోరుకునేది బీఆర్ఎస్ ప్రభుత్వాలనే

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్**





ఉట్నూర్, ప్రభాతవార్త: ప్రజలు కోరుకునేది బీఆర్ఎస్ ప్రభుత్వాలనేనని బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఉట్నూర్ పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. దేశంలో బీజేపీకి ప్రత్నామ్నాయం బీఆర్ఎస్ పార్టీనేనని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండలం ఎంపీపీ జైవంత్ రావు, వైస్ ఎంపీపీ డి బాలాజీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కందూకూరి రమేశ్, బీఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, బీఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### టీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు..

దేశంలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్ నాయక్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఉట్నూర్ పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. దేశ ప్రజల ఆశలకు ప్రతి రూపం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మాటలకే తప్ప చేతులకు పనికిరారు

**- బీజేపీ విభాగ్ ప్రముఖ్ మర్రి శశిధర్‌రెడ్డి**



ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ విభాగ్ ప్రముఖ్ మర్రిశశిధర్‌రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో మంగళవారం పర్యటనకి వచ్చారు. ఈసందర్భంగా ఆయన నాయకులను, కార్యకర్తలను, పదాధికారులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధిష్ఠానం ఆదేశాల మేరకు రాబోయే ఎన్నికల్లో తీసుకోవాల్సిన వ్యూహాల గురించి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కార్యకర్తలతో పదాధికారులతో నాయకులతో చర్చించడం జరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం మద్యం మత్తులో ఊగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ అమ్మకాల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఇది గర్వించదగ్గ విషయం కాదు అడపడుచులు ఆలోచించాలి మీ కుటుంబాలు నాశనమవుతున్నాయి ఈ కేసీఆర్ పాలన మనకు మళ్లీ కావాలా ఒకసారి ఆలోచించాలన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సర్పంచ్లకు తెలియకుండా దొంగల్లాగా నిధులను దారి మళ్లించారన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అయ్యన్నగారి భూమయ్య, మయూరి చంద్ర, సుహాసినిరెడ్డి, దినేష్ మటోలియా, జోగురవి, చిల్కూరి జ్యోతిరెడవ్డి, ముకుంద్‌రావు, సూర్యకిరణ్, మహేందర్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సుహాసినిరెడ్డి



బేల, ప్రభాతవార్త: అక్రమ కేసులతో బీజేపీ కార్యకర్తలను భయ పెట్టాలని చూస్తే సహించేది లేదని పార్టీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొగ్దూర్ గ్రామానికి పరామర్శించడానికి వెళ్లగా పోలీసులు గ్రామ సరిహద్దులోని అడ్డుకోగా, బాధితడి కుటుంబ సభ్యులను అక్కడికి పిలిపించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా సుహాసినిరెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకు ప్రజల్లో బీజేపీ ఆదరణ పెరుగుతుండడం, జోగురామన్నకి తగ్గుతున్న ఆదరణను చూసి భయపడి బీఆర్ఎస్ నాయకులు అక్రమ కేసులు బనాయించి భయ పెడుతున్నారని, బాధితుడికి న్యాయం జరిగే వరకు వారి కుటుంబానికి అండగా ఉన్నామన్నారు.

# సేవ కార్యక్రమాల్లో ముందుంటాం



నేరడిగొండ, ప్రభాతవార్త: సేవ కార్యక్రమాల్లో ముందుంటామని, అందరూ సహకరించాలని అప్పీల్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సెరికల్చర్ లైజన్ అధికారిణి రాథోడ్ పార్వతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. దీనికి స్పందించిన సాజిద్‌ఖాన్ మాట్లాడారు. ప్రతి సేవ కార్యక్రమాల్లో తాను వ్యక్తిగతంగా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎల్‌డీఎం, బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి పసుల చంటి, అప్పీల్ సంస్థ అధ్యక్షుడు గోళ్ల రమేశ్, ఉపాధ్యక్షుడు బానోత్ కర్ణ, నేరడిగొండ మండల నాయకులు రవీందర్ రాథోడ్, జాదవ్ శ్రీకాంత్, జాదవ్ శశికాంత్ పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

ఆదిలాబాద్, ప్రభాతవార్త: వేసవి కాలంలో సెలవులను వృధా చేసుకోకుండా క్రీడాకారుల కోసం వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో నిర్వహించే హాకీ క్రీడా శిక్షణ శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నెల రోజుల పాటు జరిగే హాకీ శిక్షణ శిబిరాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈమేరకు బాలూరి గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. వేసవి కాలంలో సమయాన్ని వృధా చేసుకోకుండా, చెడు అలవాట్లకు బానిస కాకుండా ఈ శిక్షణ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడాలలో 16 కేంద్రాలలో ఈ వేసవి శిక్షణ శిబిరాలు జరుగుతున్నట్లు తెలిపారు. వీటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి పార్థసారథి, పలువురు పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# ఓటేయని వారందరిపై కక్షగట్టిన ఎమ్మెల్యే

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే జోగురామన్న బీజేపీ కార్యకర్తలపైననే కాకుండా తనకు ఓటేయని వారందరిపైనా కక్షగట్టారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఆరోపించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బేల మండలంలోని కొగ్దూర్‌లో సంబంధంలేని వారిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేయించి, పోలీసులపై ఒత్తిడి తెచ్చి మరీ సోమవారం రాత్రి అరెస్ట్ చేసి జైలుకు తరలించారని, అధికారం శాశ్వతమనుకోకు జోగురామన్న అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు దినేష్ మటోలియా, జోగురవి, సుభాష్, ముకుంద్, నగేష్‌రెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, సూర్య పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని సొనాల గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి మంగళవారం మండల పరిషత్ నిధుల నుంచి ఎంపీపీ తుల శ్రీనివాస్ రూ.5లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని అయ్యప్ప భక్తుల కోసం అయ్యప్ప కమ్యూనిటీ హాల్ కోసం నాలుగు లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఎంపీటీసీలు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఇంద్రవెల్లి సర్పంచుల సంఘం మద్దతు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ గత ఐదు రోజుల నుంచి చేపడుతున్న సమ్మెకు మద్దతుగా ఇంద్రవెల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు కినక జగ్దేరావు, సర్పంచులు మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షులు కినక జగ్దేడావు మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ నాలుగు సంవత్సరాల నుంచి చాలిచాలని వేతనంతో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏమైకుంట సర్పంచ్ జాదవ్ లకన్, మేస్రం నాగనాథ్, భీంరావు పాల్గొన్నారు.

# ఎకరానికి 25 వేల రూపాయల నష్ట పరిహారాన్ని రైతులకు అందించాలి

**-రైతులను ఆదుకోవాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు**

వేములవాడ, ప్రభాతవార్త :

వడగండ్ల వానతో నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల రూపాయల తక్షణసాయాన్ని అందించాలని వేములవాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం వేములవాడ రెవెనూ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు



నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పంట నష్టాన్ని తొందరగా అందించాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానకు నష్టపోయిన రైతన్నలకు తక్షణమే నష్టపరిహారం అందించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని పోసి 20 రోజులు గడిచినా ప్రభుత్వం కొనుగోలు చేపట్టకపోవడంతో వడగండ్ల వానకు తడిసి ముద్దయిందని తెలిఆపరు. వెంటనే రైతులకు టార్పాలిన్ కవర్లను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ సిద్దోగం

**-భారీగా తరలివచ్చిన భక్తులు**

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్దోగం కార్యక్రమం మంగళశారం ఘనంగా నిర్వహించారు. సోమవారం నుండి బుధవారం వరకు సిద్దోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి గౌడ సంఘం నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీన్యిర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలుక అంజిబాబు, మాజీ సర్పంచ్ జువ్వాడి అనిల్‌రావు, నాయకులు బైరగోని రమేష్‌గౌడ్, పుల్కం రవి, బొడిగె అనిల్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బండారి హన్మాండ్లుగౌడ్, వార్డు సభ్యులు



నేతికుంట అనిల్, గుండ శేఖర్‌గౌడ్, సత్యంగౌడ్, బుర్ర తిరుపతిగౌడ్, దేవరాజంగౌడ్, నీరటి శ్రీనివాస్, రాచర్ల శేఖర్, నర్సయ్య, మాడిపల్లి దేవయ్య, మారం దేవయ్య, మహేష్, పొన్నం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు...

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ నేతలు మంగళవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ పంట నష్టపోయని రైతులకు నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలు ఎటుపోయాయని ప్రశ్నిం



చారు. ఓటు ట్యాంకు రాజకీయం చేయడం తప్ప అకాల వర్షాలాతో విలపిస్తున్న రైతులకు అండగా ఉండాలన్న సోయి కనీసం లేదన్నారు. రైతులు అరిగోసలు పడుతుంటే వాళ్ల ఓట్లతో గెలిచిన అధికార పార్టీ ఎమ్మెల్యేల జాడలేదని మండిపడ్డారు. రైతులకు సరిపడా టార్పాలిన్లు కవర్లు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగంగౌడ్, జిల్లా నాయకులు లింగాల భూపతి, నగరం సత్యనారాయణరెడ్డి, మండల రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, బాలసాని శ్రీనివాస్, పయ్యావుల శ్రీకాంత్, మధు, విక్కి, రైతులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చులగారి పర్శరాములుగౌడ్ కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు మంగళవారం పరామర్శించారు. పర్శరాములుగౌడ్ దుబ్బాక మండలంలో ఓ దినపత్రిక పాత్రి కేయునిగా పనిచేస్తుండగా, అతని మాతృమూర్తి లక్ష్మి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెల్లి కుటుంబాన్ని ఓదార్చి పాత్రికేయునికి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దూరు పర్శరాములు, నాయకులు దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, బట్టు ప్రవీణ్, శ్రావణ్ యాదవ్, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

వాణి విద్య విహార్ జూనియర్ కళాశాలలో 1993-95 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గౌతమీనగర్‌లోని ఎస్ఎ బాంకెట్ హాల్‌లో జరిగింది. ప్రస్తుతం ఎవరెవరు, ఎక్కడెక్కడ, ఏఏ రంగాల్లో స్థిరపడ్డారో ఒకరినొకరు అడిగి తెలుసుకుంటూ, తమ చిన్ననాటి జ్ఞాపకాలను, అనుభూతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఈ సందర్భంగా వారు ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కళాశాల వ్యవస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు పిటి.స్వామి, కళాశాల అధ్యాపకులను ప్రత్యేకంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఇల్లందుల శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, రాజ్‌కుమార్, రాజేందర్, సంపత్, కసనగొట్టు కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే ఎలాంటి పరిణామాలు జరుగుతాయో వివరించారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహము చేయాలని సూచించారు. అదేవిధంగా ఐకేపి సమావేశంలో కూడా బాల్య వివాహాలు, మిషన్ వాత్సల్య గురించి వివో అధ్యక్షురాలులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపిడివో, గుడి పూజారి, ఫాస్టర్, ఎంఈవో, పోలీసు అధికారులు పాల్గొని వారి వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. అనంతరం బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని కమిటీ తీర్మానించారు.

## బద్దిపోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు నైవేద్యం వండుకొని ఆటపాటలతో ఆలయానికి చేరుకొని క్యూలైన్ల ద్వారా అమ్మవారికి బోనం సమర్పించారు. భక్తులతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలన్నీ రద్దీగా మారాయి. కల్లుసాక పెట్టి మొక్కులు తీర్చుకొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్‌ని మంగళ వారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మినర్సింహం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు లక్ష్యాన్ని ఎలా ఎంచుకోవాలో ఏ విధం గా నిర్దేశించుకోవాలో ఉదాహర ణలతో వివరించారు. అనంత రం ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం డాక్టరేట్ పొందిన సందర్భంగా ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్ అధికారి కటుకం మధూకర్, ఉపాధ్యాయులు దూడం తిరుపతి, దుర్గం మోహన్, పార్వతి రాజేశ్వర్‌రావు, దుర్గం ఇస్తారు. రవికుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పరదాలు అందించిన బొద్దుల

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండలంలో వారం రోజుల పాటు కురిసిన వడగండ్ల తో కురిసిన భారీ వర్షాలకు జూలపల్లి మండలం వాడకాపూర్ గ్రామానికి చెందిన పూరి గుడిసెల మీద ఉన్న పరదాలు ధ్వంసమై నిలువ నీడ లేకుండా ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ను కోరగా వెంటనే స్పందించి వేల్పుల రమేష్, చిలుక రాజు లకు కవర్లను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అడిగిన వెంటనే కవర్లను అందించిన బొద్దులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహంకాళి తిరుపతి, భారతీయ రాష్ట్ర సమితి మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్, మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ళ రాములు, తువ్వా కనకయ్య, వేల్పుల లింగయ్య, జెట్టి రాజయ్య, మల్లయ్య, గట్టయ్య, లచ్చయ్య, ఓదెలు, గోపయ్య, కనకయ్యలు పాల్గొన్నారు.

## గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలి

ఎలిగేడు, ప్రభాత వార్త:



క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడలలో రాణించాలని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష అన్నారు. ఎలిగేడు మం డలం ముప్పిరి తోట గ్రామంలో నిర్వహించిన బహుజన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ.... యువత చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. టోర్నమెంట్‌లో మొదటి విజేతగా నిలిచిన గట్టిపల్లి టీంకు 25వేల బహుమతి ని అందజేశారు. రెండో విజేత ముప్పిరితోట టీంకు 15వేలు, మూడో బహుమతి రావులపల్లి టీంకు 5 వేలు, నాలుగో బహుమతి ముప్పిరి తోట టీంకు 5వేల బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జీ ములుగురి చంద్రశేఖర్, అసెంబ్లీ కోశాధికారి ఎండి. రియాజ్, ఎలిగేడు మండలం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మారం సతీష్, దూళికట్ట సెక్టర్ ఇంచార్జి జి. శ్రీను, ముప్పిరితోట బూత్ ప్రెసిడెంట్ రేషవేణి తిరుపతి, భూసారపు రాములు గౌడ్, సీనియర్ నాయకులు బొంకూరి సాగర్, బీఫ్ద్ టీం సాగర్, అల్లి రమేష్, గుల్లే సంతోష్, టోర్నమెంట్ ఆర్గనైజర్ బత్తిని తిరుపతి, మెట్టు శ్రీకాంత్, పూరెల్ల సాయి, మైలారపు నాగరాజ్‌లు పాల్గొన్నారు.

# వార్షిక లక్ష్యం దిశగా భూగర్భ గనులు

## -జియం బి.సంజీవ రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త

కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల సహకారంతో శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ గనులు వార్షిక లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నాయని జియం బి.సంజీవ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఆర్కే5 గని 106 శాతం, ఆర్కే 6గని 116శాతం, ఆర్కే7గని 99శాతం, ఆర్కే న్యూటెక్ గని 95 శాతం, ఎస్సార్పీ1గని 90శాతం, ఎస్సార్పీ 3గని 89శాతం, ఐకె1ఎ గని 80శాతంతో భూగర్భ గనులు 96శాతం, ఎస్ఆర్పీ ఓసిపి 39శాతం,



ఐకె ఓసిపి 76 శాతంతో, ఓసిపిలు 49 శాతంతో ఏరియా మొత్తం 60 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. రాబోయే వర్షకాలం దృష్ట్యా ఏరియాలోని ఉపరితల గనుల క్వారీలలో నీరు నిలువకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపడతామన్నారు. గత నెలలో శ్రీరాంపూర్ ఏరియాలో 49 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు ఉద్యోగుల పిల్లలకు మెరిట్‌స్కాలర్‌షిప్‌లు అంద జేశామని, ఏరియాలో ఉద్యోగుల సౌకర్యార్థం రెండు మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించినట్లు తెలిపారు. చెన్నూర్‌లో 24 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ ఎస్వోటు జియం గోపాల్ సింగ్, డిజిఎం(పర్సనల్) ఆనందరావు, డిజియం(ఐఈడి) చిరంజీవులు, ఏజెంట్ ఏవీ రెడ్డి, సీనియర్ పిఓ కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్‌తో కలిసి రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలని, వేసవి దృష్ట్యా త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాలు, ఇంటర్మీడియట్ గోదాముల నుండి ధాన్యాన్ని తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం విక్రయించిన రైతులకు సంబంధిత రశీదును తప్పనిసరిగా అందించాలని, రైతు ధాన్యం కొనుగోలు వివరాలను ట్యాబ్లలో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాగింగ్ చేసిన మిల్లులకు పంపించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి 2వేల 60 రూపాయలు, సాధారణ రకానికి 2వేల 40 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కల్లాలలోనే ధాన్యాన్ని శుభ్రం చేసి తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల మేరకు ధాన్యాన్ని తరలించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల నుండి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన గన్నీ సంచులలో నింపాలని, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌నం. 6303928682 ను ఏర్పాటు చేయడం జరిగిందని, సందేహాలు, సలహాల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు నల్మాసు కాంతాయ్య, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్‌పోర్ట్స్ ఏజెన్సీ ప్రతినిధుల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు

# దేశానికే ఆదర్శం

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయడం హర్షణియమని, కోల్‌బెల్ట్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ ముఖ్యమంత్రి కేసిఆర్ కృషితో సాకారమైందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇండ్ల పట్టాల దరఖాస్తు ప్రక్రియలో ప్రభుత్వ రుసుములు తప్ప ఇతరుల ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, ఎమ్మార్వో జ్యోతి, కౌన్సిలర్లు మేకల దాసు, పూదరి కుమార్, మహేష్, మల్లయ్య, బండి పద్మ, లక్ష్మీ, లావణ్య, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, అన్నయ్య, రఫీక్ ఖాన్, ప్రశాంత్, నరేందర్, రవి గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా జిలాన కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని మహిళ ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారం భించిన ఆరోగ్య మహిళా కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 4 కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ రోజు 61 మంది మహిళలకు సేవలు అందించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో వైద్య సేవలను ఉదయం 9గం॥లకే ప్రారంభించాలని సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో డయాగ్నోస్టిక్స్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మపోషక లోపాల గుర్తింపు, మూత్రనాళ సమస్య, పిసిఓ.ఎస్.మోనోపాజ్, శరీర బరువు నిర్వహణతో పాటు ఐ.ఈ.సి మొబిలైజేషన్ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కేంద్రంలో 60నుండి 70 మంది మహిళలను పరీక్షించాలని, ఆరోగ్య మహిళా కేంద్రాలను వినియోగించుకునే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 4కేంద్రాలలో 247 మంది మహిళలకు ఓ.పి నిర్వహించి 108 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 13 మంది మూత్రనాళ, 49 మందికి సూక్ష్మ పోషక, 57 మందికి థైరాయిడ్ ప్రొఫైల్, 44మందికి విటమిన్-డి, 54 మందికి సిబిపి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 9 మందికి మెరుగైన సేవల నిమిత్తం సిఫారుసు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా॥నీరజ, వైద్యులు వైష్ణవి, స్వరూప, వందన, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావుని కలిసిన ఎస్సిటి చైర్మన్ ప్రసాద్ నేత

జన్నారం, ప్రభాతవార్త

మంత్రి హరీష్ రావును ఎస్సీటి చైర్మన్ టిఎన్ ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు



సాయిని ప్రసాద్ నేత కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల చిరస్థాయిగా నిలిచిపోయే నిర్మాణం చేపట్టి దేశమే అబ్బు రపరిచే విధంగా ముఖ్యమంత్రిచే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని ప్రారం భించిన సందర్భంగా మంగళవారం రోజున రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుని సచి వాలయంలోని వారి చాంబర్లో జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన ఎస్సిటి చైర్మన్, తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవలు అందించే సచివాలయం నిర్మించి దానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం ప్రపంచ మేధావి విజ్ఞానవంతుడికి అందించిన గొప్ప గౌరవంగా భావించి ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి నేతకాని విద్యార్థి సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం అధికారులు ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం అందించే ప్రభుత్వ పాలన సచివాలయం నుండి కొనసాగాలని కోరారు.

## బెల్లంపల్లి అధికారులతో ఎమ్మెల్యే

# చిన్నయ్య సమావేశం

బెల్లంపల్లి, ప్రభాతవార్త




బెల్లంపల్లి నియోజకవర్గం ఈ నెల 8వ తేదీన పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇండ్ల పట్టాల గురించి కౌన్సిలర్స్, కోఆప్షన్,రెవెన్యూ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

## మక్కా కొనుగోలు కేంద్రాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే

బోథ్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మంగళవారం మక్కా కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతులు పండించిన ప్రతి గింజను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం మార్కెట్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అలాగే మార్కెట్‌లో పని చేసే కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

# పీఈటీల దరఖాస్తుల ఆహ్వానం

మందమర్రి, ప్రభాతవార్త

డబ్ల్యూపిఎస్,జిఏ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కోసం ఏరియాలోని పిఈటిలు అప్లై చేసుకోవాలని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపులు మందమర్రి, రామకృష్ణాపూర్, సోమగూడెం, బెల్లంపల్లి మొదలగు ఏరియాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పై వివరాలకై సంప్రదించవలసిన సెల్ నెంబర్ 9908555089.